క్రైం న్యూస్

డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితుడికి వినూత్న శిక్ష

మహబూబ్‌నగర్,క్రైమ్, సెప్టెంబర్16(ఆంధ్రప్రభ): మహబూబ్ నగర్ పట్టణంలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిపై న్యాయస్థానం వినూత్నమైన తీర్పును ఇచ్చింది. శిక్ష అనేది కేవలం దండన మాత్రమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలనే ఉద్దేశంతో, సామాజిక సేవ రూపంలో శిక్షను విధించింది. ఈ తీర్పును మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు

ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న నిందితుడు

అమలు చేశారు.గత నెల ఆగస్టు 24న సాయంత్రం బోయపల్లి రహదారిపై ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీలలో మొతినగర్ కు చెందిన రాఘవేందర్ మద్యం సేవించి మోటర్ సైకిల్ నడుపుతూ పట్టుబడ్డాడు.ఈ కేసులో మంగళవారం 2వ తరగతి కోర్టు, స్పెషల్ జడ్జి డి. నిర్మలా, నిందితుడికి రెండు రోజుల సామాజిక సేవతో పాటు 2 వేలు నగదు జరిమానా విధించారు. సామాజిక సేవ (కమ్యూనిటీ సర్వీస్) అనగా ప్రధాన కూడళ్లలో ప్లకార్డులు పట్టుకొని వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, దీని వల్ల కలిగే నష్టాలను వివరించాలని ఆదేశిస్తూ శిక్ష విధించింది.ఈ మేరకు మహబూబ్ నగర్ ట్రాఫిక్ పోలీసులు ఈ తీర్పును అమలు చేసి,పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిందితుడు సామాజికసేవ నిర్వహించేలా చర్యలు చేపట్టారు.

క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యం : డీఎంహెచ్‌వో

నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ): .క్షయ వ్యాధి సోకే అవకాశం కల ప్రజలందరికీ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించి క్షయ వ్యాధి నీ ప్రాథమిక దశలో గుర్తించి సంపూర్ణ చికిత్స అందించడం వలన క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ గారు తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ మండలంలోని గగ్గలపల్లి గ్రామంలో క్షయ వ్యాధి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి వెంకటాపూర్, పులజాల, మల్కాపూర్ గ్రామాల నుండి క్షయ వ్యాధి సోకే అవకాశం కల ప్రజలను తరలించి ఎక్స్రే పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి సోకే అవకాశం గల మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానము, మద్యపానం చేసేవారు, గతంలో క్షయ వ్యాధికి గురైన వారు వారి కుటుంబ సభ్యులను 220 ప్రజలను ఈ శిబిరానికి తరలించి పరీక్షలు నిర్వహించారు. ఈ ఎక్స్రే పరీక్షలో అనుమానితులను కళ్లె పరీక్షలు నిర్వహిస్తారు. ఇలాంటి శిబిరాలు జిల్లాలోని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నారు కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్ష వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం ద్వారా క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చు అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ముత్తునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి,

శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి రవికుమార్

పర్యవేక్షకులు జ్యోతి ,ప్రమీల, ఎస్ టి ఎస్ శ్రీను, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఎక్స్రేటెక్నీషియన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్వాహకులు

పూరిగుడిసె దగ్ధం.. నాయకుల పరామర్శ

కొల్లాపూర్,సెప్టెంబర్16 (ఆంధ్రప్రభ): కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామంలో పెద్ద దగడ విష్ణు నివాసముంటున్న పూరి గుడిసె ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకల నాగరాజు, మాజీ ఎంపీపీ నిరంజన్‌రావు, మాజీ సర్పంచ్ పాశం నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, విష్ణు కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా మేకల నాగరాజు విష్ణుకు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని విష్ణు కు మనో ధైర్యం చెప్పారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..: ఎమ్మెల్యే

అమ్రాబాద్, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ): అంగన్వాడీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని టి పిసిసి ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని అంగన్వాడి ట్రైనింగ్ సెంటర్ ను పరిశీలించి మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలను అన్ని రకాలుగా పౌష్టికాహారం పాలు పండ్లు గుడ్లు అన్ని రకాలుగా అందజేయాలని అంగన్వాడి ఆశా వర్కర్లతో అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు వారు ఎదుర్కొంటున్న దివ్యకాల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోవడంతో పాటు అసెంబ్లీలో మాట్లాడి పరిష్కారానికి చొరవ చూపుతానని అన్నారు అయితే అంగన్వాడీలు చిత్తశుద్ధితో చిన్నారి బాలలకు పౌష్టికాహారం అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మన్ననూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఆర్టీవో అధికారుల తనిఖీ

అలంపూర్ సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ): ఉండవెల్లి మండల పరిధి అలంపూర్ చౌరస్తాలో మంగళవారం ప్రైవేటు స్కూల్ బస్సులను ఆర్టీవో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 21 ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. స్కూల్ బస్సులకు వివిధ రకాలైన అనుమతులు పర్మిషన్లు లేకపోవడంతో తొమ్మిది బస్సులపై కేసుల నమోదు చేసినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీవో అధికారులు తెలిపారు.

వివరాలు సేకరిస్తున్న అధికారులు

కుటుంబ తగాదాల నేపథ్యంలో భర్తను చంపిన భార్య

భర్తపై వేడి నూనె పోసిన భార్య..
చికిత్స పొందుతూ మరణించిన భర్త ..
నిందితురాలిని రిమాండ్‌కు తరలించిన ఎస్సై

మల్దకల్, సెప్టెంబర్ 16 (ఆంధ్ర ప్రభ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం, మల్లెందోడ్డి గ్రామం లో దారుణం చోటు చేసుకుంది. నిద్రిస్తున్న భర్త వెంకటేష్ పై వేడినూనే పోసి భార్య పద్మ..వివరాల్లోకి వెళితే గత 8 సంవత్సరాల క్రితం వెంకటేశ్ పద్మలకి వివాహం జరిగింది కగా విరికి ముగ్గురు సంతనం ఉన్నది కాగా వివాహం అనంతరం భార్య,భర్తలు తరుచు గొడవ పడేవారని అందులో భాగంగా ఈ నెల 11వ తేది ఉదయం 5గంటల సమయం లో నిద్రిస్తున్న భర్త వెంకటేష్ పై భార్య పద్మ నూనెను వేడి పోసింది వెంకటేష్ కు తీవ్ర గాయాలు కాగ గద్వాల ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమించడంతో డాక్టర్లు కర్నూల్ ఆసుపత్రికి పంపించారు.కగా చికిత్స పొందుతు నిన్న సాయంత్రం వెంకటేష్ మరణించడం జరిగింది..ఈనెల 11వ తేదిన సంఘటన జరిగిన రోజు భార్య పద్మను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం పద్మను రిమాండ్ కు తరలించడం జరిగిందని మల్దకల్ ఎస్ఐ నందికర్ తెలిపారు.

వెంకటేష్, పద్మ (ఫైల్)

నేడు ప్రజాపాలన దినోత్సవం : కలెక్టర్

కలెక్టరేట్ నాగర్ కర్నూల్ , సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం ఆవరణలో జరిగే జాతీయ పతాకావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా బుధవారం ఉదయం 9-45 గంటలకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నాగర్ కర్నూల్, 9-50 ని లకు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, అనంతరం ఉదయం 9-55 గంటలకు ముఖ్య అతిథి అయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, వస్తారని ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథి అయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఉదయం 10-05 గంటలకు ముఖ్య అతిథి సందేశం ఉంటుందన్నారు. అనంతరం ఉదయం 10-30 గంటలకు జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 10-50 ని॥లకు వందన సమర్పణ, ఉంటుందని కావున ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు, ఇట్టి కార్యక్రమము నందు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపినారు. ప్రభుత్వ సూచనల మేరకు చేపట్టిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేశామని కలెక్టర్ వివరించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 501, సలీకాన్ అరుం, జనోల జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

వేలం తేది : 26-09-2025న ఉ॥11.00గం॥లకు

క్ర.సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు
1	జూబ్లీహిల్స్	103942517585	ఇ కె కుమార్
2	జూబ్లీహిల్స్	103942517353	రాచల ఎన్ రెడ్డి

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్